# GOVERNMENT DEGREE COLLEGE, MANTHANI

## PEDDAPALLI-Dist.

## International Girl Child Day 11th Oct,2022






## సమాజాన్ని ముందుకు తీసుకు వెళ్లడంలో బాలికలే ముందుండాలి

### -మంథని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎండీ.తాహెర్ హుస్సేన్

**మంథని ప్రతినిధి, ప్రజాక్రాంతి, అక్టోబర్ 11 :** సమాజాన్ని ముందుకు తీసుకు వెళ్లడంలో ప్రస్తుత బాలికలే ముందు ఉండాలని మంథని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎండీ.తాహెర్ హుస్సేన్ పిలుపునిచ్చారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథని ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఎండీ.తాహెర్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకబాలుడు చదువు కుంటే అది తన వరకే పరిమితమవుతుందని అదే బాలికల చదువు తమ ఇంటిని సమాజాన్ని ప్రభావితం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంఆఫీసర్ లక్ష్మీ నారాయణ, అధ్యాపకులు కృష్ణ, సతీష్, అమర్నాథ్, ముకుందాం, పర్శయ్య, మానస బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులుపాల్గొన్నారు.



వార్త

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ఎన్ఎస్ఎస్ మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్స్‌పాల్ ఎండి తాహెర్ హుస్సేన్ మాట్లాడుతూ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లటంలో బాలికలే ముందుండాలన్నారు. బాలుని చదువు అతని వరకే ఉంటుందని బాలిక చదువు ఇంటిని సమాజాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మినారాయణ, అధ్యాపకులు కృష్ణ,, సతీష్, అమర్నాత్, ముకుందం, పద్మయ్య, మానసతో పాటు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 12/10/2022, Edition: karimnagar(Karimnagar dist), Page: 5
Source : https://epaper.vaartha.com/

ఆంధ్రప్రభ
www.prabhanews.com

# ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం

**మంథని రూరల్, అక్టోబర్ 11 (ప్రభన్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం మంథని మండలంలోని మల్లేపల్లి గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ఎండీ తాహెర్ హుస్సేన్ పాల్గొని సమాజాన్ని ముందుకు తీసుకు వెళ్లడంలో ప్రస్తుత బాలికలే ముందు ఉండాలన్నారు. ఎందుకంటే ఒక బాలుడు చదువుకుంటే అది తన వరకే పరిమితమవుతుందని, అదే బాలికల చదువు తమ ఇంటిని సమాజాన్ని ప్రభావితం చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు కృష్ణ సతీష్,



బాలికా దినోత్సవం వేడుకల దృశ్యం

అమర్‌నాథ్, ముకుందం, పద్మయ్య, మానస, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.